# అంతర కళాశాలల పోటీల్లో రాణింపు



విజేతలతో అధ్యాపక బృందం

**తేలప్రోలు (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే** : ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన 37వ రాష్ట్ర స్థాయి అంతర కళాశాలల పోటీల్లో తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మూడు విభాగాల్లో బహుమతులు సాధించారు. ఈ నెల 19వ తేదీన విజయవాడ కె.బి.ఎన్.కళాశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎస్‌కె సుహెల్ (ఈఈఈ, మూడో సంవత్సరం) తెలుగు వక్తృత్వంలో, ఎ.లక్ష్మీదుర్గ (ఈఈఈ, మూడో సంవత్సరం) తెలుగు వ్యాస రచనలో, డి.అపరాజిత(సీయస్ఈ, మూడో సంవత్సరం) ఆంగ్ల మాధ్యమం వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానాలను గెలుచుకున్నారు. మంగళవారం వీరిని కళాశాలలో ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు అభినందించారు. వివిధ విభాగాల అధిపతులు ఎం.రేవతీదేవి, ఎం.సాంబశివరావు, కె.నరేష్ పాల్గొన్నారు.